
గడ్డిమందు తాగి ఇంటి ఆవరణలో కింద పడిపోయిన ప్రేమ జంట

పెళ్లి కల చెదురుతోందని..
- ప్రేమజంట ఆత్మహత్యాయత్నం
- ప్రియుడు మృతి.. చికిత్స పొందుతున్న ప్రియురాలు
- పెళ్లి చేసుకోవడానికి తరచూ ఏదో ఒక ఆటంకంతో మనస్తాపం
- జనగామ జిల్లాలో ఘటన

7

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జయశంకర్ భూపాలపల్లి
బుధవారం 8 అక్టోబరు 2025



ఆంధ్రజ్యోతికి 23 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా దూసుకెళ్తున్న ఆంధ్రజ్యోతి దినపత్రిక 22వసంతాలు పూర్తి చేసుకొని 23వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా టేకుమట్ల మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అధికారులకు, జర్నలిస్టులకు
దీపావళి పర్వదిన శుభాకాంక్షలు
Happy Birthday
డి. మానస రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
పంచాయితీరాజ్ - టేకుమట్ల
మీ శ్రేయోభిలాషి

వస్తున్నారదిగో వారసులు..



- అధికార కాంగ్రెస్‌లో రాజకీయ సందడి
- జడ్పీ పీఠాలపై నేతల నజర్
- వారసులను రాజకీయాల్లోకి తెచ్చేందుకు కసరత్తు
- జడ్పీ చైర్మన్ పదవిని రాజకీయ భవిష్యత్తుకు పునాదిగా భావిస్తున్న నేతలు
- రిజర్వేషన్ కలిసిరాని చోట వైస్‌చైర్మన్ పదవిపై కన్ను
- జడ్పీటీసీ స్థానం నుంచి పోటీకి ప్రణాళిక
- జిల్లా చైర్మన్ పదవి దక్కితే ఎమ్మెల్యే టికెట్ రేసులోకి రావచ్చనే ఆలోచన

స్థానిక ఎన్నికల భేరి ఉమ్మడి జిల్లాలో సరికొత్త రాజకీయ వాతావరణానికి తెరతీస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీలో నవ యువ రక్తంతో కూడిన వారసుల సందడి కనిపిస్తోంది. అనేక ఏళ్లుగా రాజకీయాల్లో స్థిరపడిన నేతలు తమ వారసుల రాజకీయాలకు దారులు వేస్తున్నారు. ఎన్నికల్లో బరిలో నిలిపేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. జడ్పీ పీఠంపై కన్నేసి తమ వారసులను బరిలోకి దించేందుకు కసరత్తు చేస్తున్నారు. రిజర్వేషన్లు కలిసిరాకుంటే జడ్పీ వైస్ చైర్మన్ పదవిని దక్కించుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారు. భవిష్యత్తు రాజకీయాలకు స్థానికసంస్థల ఎన్నికలే కీలకంగా భావిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, గత ఎన్నికల్లో ఓడిపోయిన నేతలు, టికెట్ రాని నేతలు.. తమ రాజకీయ వారసుల కోసం పావులు కదుపుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ అధిష్ఠానం ఉమ్మడి జిల్లాలోని అన్ని జడ్పీ చైర్మన్ స్థానాల్లో హస్తం పాగా వేయాలని నేతలకు టార్గెట్ పెట్టింది. దీంతో ఓరుగల్లులో స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి.

▪ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు తమ వారసులను రాజకీయాల్లోకి తెచ్చేందుకు ఆరాటపడుతున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. తన కుమార్తె కావ్యను ఎంపీ బరిలో దించి గెలిపించుకున్నారు. కడియం శ్రీహరిని చాలామంది నేతలు స్ఫూర్తిగా తీసుకుని దీపం ఉండగానే ఇల్లు చక్క పెట్టుకునేలో పనిలో పడ్డారు. తమ వారసులను రాజకీయ అరంగేట్రం చేసేందుకు స్థానిక ఎన్నికలను టార్గెట్‌గా చేసుకున్నారు. తమ వారసుల రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా జడ్పీ చైర్మన్ లాంటి కీలకమైన పదవిపై దృష్టి సారించారు.

ప్రధానంగా ఎస్సీ మహిళకు రిజర్వు అయిన హనుమకొండ జడ్పీ చైర్‌పర్సన్ స్థానంపై కాంగ్రెస్ సీనియర్ నేత దొమ్మాటి సాంబయ్య.. తన కూతురు దొమ్మాటి మౌనికను బరిలో దించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. టీపీసీసీకి చేరిన జాబితాలో మౌనిక పేరును జిల్లా పార్టీ నేతలు ప్రతిపాదించినట్లుగా సమాచారం. పరకాల జడ్పీటీసీ స్థానం జనరల్‌గా ఉండటంతో ఇక్కడి నుంచి తన కూతురిని బరిలో దించేందుకు దొమ్మాటి రంగంలోకి దిగారు. సొంత మండలం కావటంతో పాటు దొమ్మాటికి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్, లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ టికెట్ చేజారాయి. దీంతో పార్టీలో మౌనిక విషయంలో ఎలాంటి విభేదాలు లేకుండా జడ్పీ చైర్‌పర్సన్‌గా అంగీకారం తెలిపినట్లుగా ప్రచారం జరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారనే వార్తలు వినిపిస్తున్నాయి. హనుమకొండ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలతో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి సైతం చర్చలు జరిపారని విశ్వసనీయ సమాచారం.

ఇక ములుగు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి ఎస్టీ మహిళకు రిజర్వు అయింది. తొలుత మంత్రి సీతక్క.. తన కుమారుడు సూర్యను రాజకీయాల్లోకి తీసుకవచ్చేందుకు జడ్పీ ఎన్నికలను అవకాశంగా తీసుకుంటారని ప్రచారం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సూర్యకు పినపాక అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని సీతక్క పట్టుపట్టారు. అయితే రాజకీయ సమీకరణలో సూర్యకు టికెట్ దక్కకుండా పోయింది. జడ్పీ చైర్‌పర్సన్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వు కావటంతో సూర్య సతీమణి కుసుమను బరిలోకి దించుతారనే ప్రచారం జరుగుతోంది. ములుగు జడ్పీటీసీ స్థానం ఎస్టీ జనరల్‌గా రిజర్వు కావటంతో కుసుమను బరిలో దించి జడ్పీ చైర్‌పర్సన్ చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎస్టీ మహిళల్లో ఈ స్థాయిలో పదవిని చేపట్టే నాయకురాలు లేరని, కాంగ్రెస్ కేడర్ కూడా కుసుమ వైపు మొగ్గు చూపుతున్నారనే చర్చ

(మిగతా 7లో..)

టార్గెట్ అసెంబ్లీనే...

స్థానిక సంస్థల ఎన్నికల బరిలో తమ వారసులను బరిలో దించుతున్న నేతల అసలు టార్గెట్ అసెంబ్లీ ఎన్నికలే అనే ప్రచారం ఉంది. 2028లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరుగనుంది. కొత్తగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు, నాలుగు స్థానాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కొత్త అసెంబ్లీ స్థానాలతో పాటు పాత అసెంబ్లీ స్థానాల రిజర్వేషన్ల మార్పు, సరిహద్దుల మార్పులు జరుగున్నాయి. అంతేకాకుండా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానుంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విభజన పూర్తయ్యే వరకే క్రియాశీలక రాజకీయాల్లో ఉంటే.. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు టికెట్ అడిగే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. తమతో పాటు వారసులకు కూడా అదృష్టం ఉంటే పోటీ చేసే అవకాశం దొరుకుతుందనే లెక్కల్లో నేతలు ఉన్నారు.


ఏటీసీలో టెక్నాలజీ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, సబ్ కలెక్టర్

సాంకేతిక నైపుణ్య శిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూపుతో కలిసి చేపట్టిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ) ద్వారా అందించే సాంకేతిక నైపుణ్య శిక్షణతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. ఏటీసీలో సాంకేతిక యంత్రాలు, తరగతి గదులను వెంటనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ప్రిన్సిపాల్, అధ్యాపకులను ఆదేశించారు. కాటారం ఏటీసీని సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మితో కలిసి మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పలు ల్యాబ్‌ల్లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించారు. ఇంకా పూర్తిస్థాయిలో అమర్చకపోవడంపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహణలో పారదర్శకత, సమర్థత చూపాలని, అత్యాధునిక సాంకేతిక శిక్షణకు అవసరమైన ఏర్పాట్లను, విద్యార్థులకు సౌకర్యాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం సముదాయంలో స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూముల భద్రత, సీసీ కెమెరాలు, విద్యుత్ ఏర్పాటు, పోలీసు బందోబస్తు, ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై అధికారులను ఆరా తీశారు. ఎంపీడీవోలు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దివ్యాంగులకు ర్యాంపులు, మూడు చక్రాల సైకిళ్లు అందుబాటులో ఉండేలా డీడబ్ల్యూవో మల్లీశ్వరి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఏటీసీ ప్రిన్సిపాల్ భిక్షపతి తదితరులు ఉన్నారు.

విషజ్వరంతో నర్సింగ్ విద్యార్థిని మృతి


అంజలి(ఫైల్)

వాజేడు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి) : విషజ్వరంతో నర్సింగ్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం కాలనీలో నివాసం ఉంటున్న జాక మదనయ్య, రాజేశ్వరి దంపతులకు అంజలి (18)ఏకైక కూతురు. ఖమ్మంలో బీఎస్సీ నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతోంది. దసరా సెలవులకు ఇంటికి వచ్చిన అంజలి పది రోజుల క్రితం జ్వరం బారిన పడింది. మూడు రోజుల క్రితం తీవ్రత ఎక్కువ కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఏటూరునాగారం వైద్యశాలకు తరలించారు. చికిత్సను అందిస్తుండగా పరిస్థితి విషమించింది. దీంతో డాక్టర్ల సూచన మేరకు వరంగల్‌కు తీసుకెళ్లి ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్చారు. ఆర్థిక స్థోమత అంతంత మాత్రమే కావడంతో ఆస్పత్రి బిల్లులు కట్టలేక వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్సను అందిస్తుండగా మంగళవారం తెల్లవారుజామున అంజలి మృతిచెందింది. ఒక్కగానొక్క కూతురి మృతితో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది.

WANTED
WARDENS
MALE : 5, FEMALE : 5
హాస్టల్‌లో ఉండే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
SHARADA VIDYALAYAM HIGH SCHOOL, PARKAL.
Cont : 9000733949, 9652177306


రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ

పకడ్బందీగా ఎన్నికల ఖర్చు వివరాలు నమోదు

అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థుల ఖర్చులను పకడ్బందీగా నమోదు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, డీపీవో, ఆడిట్ అధికారులు, ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ షాపుల యజమానులతో ఆమె కలెక్టరేట్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ సర్పంచి ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఖర్చులను పర్యవేక్షించడానికి రేట్‌చార్ట్ రూపొందించినట్లు తెలిపారు. దీని ప్రకారం ప్రతి ప్రచార సామగ్రి, ఫ్లెక్సీ, పోస్టర్, వాహనాల అద్దె, ప్రకటనలు ఇతర ఖర్చుల వివరాలు స్థానిక రేట్ల ఆధారంగా అభ్యర్థుల ఖర్చుల్లో జమ చేయనున్నట్లు వివరించారు. అభ్యర్థులు ప్రచారం నిర్వహించుకునేందుకు తప్పనిసరిగా అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో ఆడిట్ అధికారి మానస, డీపీవో శ్రీలత, డీపీఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీజేఐ గవాయ్‌పై దాడికి నిరసన

ములుగు టౌన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రజా సంఘాల నాయకులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాహుల్ నాయక్ మాట్లాడుతూ సర్వోన్నత న్యాయస్థానంలో అత్యున్నత స్థానంలో కూర్చొన్న చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి యత్నించడం హేయమన్నారు. దాడి చేసిన వ్యక్తిని, ఆయన వెనుక ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సాగర్, ఎస్సీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ నాయకుడు కాకి అశోక్, జాగృతి సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు కర్నాకర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొచ్చు సాంబయ్య, మాట్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.


ములుగులో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

44 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు

- పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు నక్సల్ మంద రూబెన్
- రూ.8లక్షల రివార్డు అందజేసిన సీపీ సన్‌ప్రీత్ సింగ్
- పలు ఘటనల్లో నిందితుడిగా ఉన్న రూబెన్



వివరాలు వెల్లడిస్తున్న సీపీ, వెనుకాల లొంగిపోయిన మావోయిస్టు రూబెన్

7

కుమరం భీంకు ఘన నివాళి


మహాముత్తారం మండలం యామన్‌పల్లిలో కుమరంభీం విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మధు

వెంకటాపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం ఆదివాసీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో కుమరంభీం వర్ధంతిని మంగళారం నిర్వహించారు. కుమరం భీం విగ్రహానికి ఆదివాసీ పెద్దలు పాయం నాగేశ్వర్‌రావు, సప్పుల సూర్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివాసీ సంఘాల నాయకులు పర్శిక సతీష్, పూనెం రాంచందర్‌రావు మాట్లాడుతూజల్, జంగిల్, జమీన్ నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కుమరంభీం అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు చింత సోమరాజు, సమ్మయ్య, రాంబాబు, ప్రసాద్, మహేష్, చిరంజీవి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

- మహాముత్తారం (ఆంధ్రజ్యోతి): కుమరంభీ వర్ధంతి సందర్భంగా మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో ఆయన విగ్రహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మెండా వెంకటస్వామి, రాజిరెడ్డి, కొండాల్‌రెడ్డి, బాలాజీ, జగపతి, ధరమ్‌సింగ్, ఆర్. స్వామి, వెంకటయ్య, జగపతి తదితరులు పాల్గొన్నారు.
- కన్నాయిగూడెం (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని కుమరంభీం విగ్రహం వద్ద తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గుండ్ల పాపారావు ఆధ్వ ర్యంలో నివాళులర్పించారు. ములుగు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కల్యాణి, తుడుందెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడెం బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అఫ్సర్ పాషా, ఇన్‌చార్జి జాడి రాంబాబు పాల్గొన్నారు.
- తాడ్వాయి(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడ్వాయి, కొండపర్తి, కాలువపల్లి, మేడారంలో కుమరంభీం విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఆదివాసీలు నివాళులర్పించారు.


వెంకటాపురంలో ఆదివాసీ సంఘాల నేతలనివాళులు

బహిరంగ ప్రకటన

ICICI Bank
నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో అక్టోబర్ 18, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: బాచుపల్లి	
279957000042	అడుసుమిల్లి పూర్ణచంద్రుడు
శాఖ పేరు: బోధన్	
376962007197	కట్ట భాను చందర్ గౌడ్
శాఖ పేరు: ఘట్‌కేసర్	
179362007552	వినోద్ కుమార్ శర్మ
శాఖ పేరు: గుడిపల్లి	
221962000548	ముద్దునూరు శివయ్య
శాఖ పేరు: హైదరాబాద్ - ఐమేజ్ గార్డెన్స్	
720362000555	కంపల్లి గిరీష్ కుమార్
శాఖ పేరు: హైదరాబాద్ - కొంపల్లి మెయిన్	
487157000012	బడిపూడి పవన్‌కుమార్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - లంగర్‌హౌస్	
236457000015	అఫ్రీన్
శాఖ పేరు: హైదరాబాద్ - రాజేంద్ర నగర్-2	
499962000058	ఎండి సమి అహ్మద్
శాఖ పేరు: హైదరాబాద్ - అమీర్‌పేట్	
111362004712	కె.ఎల్.వాదిత్య వర్మ
శాఖ పేరు: హైదరాబాద్ - బంజారాహిల్స్-14	
236557000055	షేక్ ముజాఫర్
శాఖ పేరు: హైదరాబాద్ - బర్కత్‌పుర	
112262002338	అమర్‌జీత్‌సింగ్ పన్ను
శాఖ పేరు: హైదరాబాద్ - చందానగర్	
058862007424	దారుకుమల్లి మురళీకృష్ణ
058857000230	కనుకుంట్ల అనిల్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - దిల్‌సుఖ్‌నగర్	
024362012596	బల్లూరి శరత్‌చంద్ర
శాఖ పేరు: హైదరాబాద్ - కొత్తగూడ	
176957000030	సాగం రవితేజ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - సాకేత్	
231962000789	సంధ్య చౌహాన్
శాఖ పేరు: హైదరాబాద్ - సంజీవరెడ్డినగర్	
007562021581	గణేష్ సాంబశివరావు
007562019100	పున్నమాట్ల యశోద లక్ష్మి
శాఖ పేరు: హైదరాబాద్ - సంతోష్ నగర్	
103562003375	మహ్మద్ బుర్హానుద్దీన్ సిద్దిఖీ
103562003495	మహ్మద్ బుర్హానుద్దీన్ సిద్దిఖీ
శాఖ పేరు: హైదరాబాద్ - శేరిలింగంపల్లి	
131762003264	కుంచపు భార్గవి

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్ - వెస్ట్ మారేడుపల్లి	
193657000006	భోగడి చంద్రశేఖర్
శాఖ పేరు: హైదరాబాద్ - యాప్రాల్	
237362000999	మఠం లింగం
శాఖ పేరు: జడ్చర్ల, ఆంధ్రప్రదేశ్	
351462009358	కొత్తగొల్ల వెంకటేశం
351457000016	ఎ రవి కుమార్
శాఖ పేరు: జగిత్యాల	
280862007915	లక్కకుల తిరుపతి
280862008910	తుకుంట్ల సుకుమార్
280862009706	ఒల్లాల లత
280862009716	బండి వెంకటేశ్
శాఖ పేరు: జమ్మికుంట	
412762004593	గుజరి సాంబ శివరావ్
412762004432	పేరబోయిన కనకరాజు
శాఖ పేరు: జనగాం	
070362017460	డి రవీందర్ గౌడ్
శాఖ పేరు: కరీంనగర్ - మంకమ్మతోట	
130762003341	ముమ్మడి నరసింహాచారి
శాఖ పేరు: కరీంనగర్ - రేకుర్తి	
596857000001	యమున్గ్ల హరికృష్ణ
శాఖ పేరు: ఖమ్మం	
068462006245	పాముల నాగరాజు
శాఖ పేరు: కొర్రపల్లి	
220657000070	మాదనపల్లి రాజేశ్వరరావ్
శాఖ పేరు: కూకట్‌పల్లి - ప్రగతినగర్	
277762003483	సాంబశివ రావ్ ఎమ్
శాఖ పేరు: లదునూర్	
286462000447	బుస్సబోయిన శ్రీకాంత్
286462000782	కర్రె సిద్దులు
శాఖ పేరు: మంథని	
771962000376	ఎస్ కె వలి అహ్మద్
శాఖ పేరు: మెదక్	
069062024153	చింతల బాల్ రాజ్
069062024162	అగ్గెలబ ఇంద్ర
శాఖ పేరు: మోహన్‌రావ్ పేట్	
220862001748	మరిపల్లి రాకేష్‌గౌడ్
220862001762	ముత్యాల మానస
220862002245	గొర్రె జనార్దన్
శాఖ పేరు: ముధోల్ - ఆంధ్రప్రదేశ్	
204562003346	ధర్మపురి రాజ్ కుమార్
204562005518	ధర్మపురి రాజ్ కుమార్
204562005544	సయ్యద్ ఇర్ఫాన్ అలీ
204562005825	చిట్యాల లలిత
శాఖ పేరు: నరసంపేట్	
092162033536	వెంకట రమణ మూర్తి వండ్రంగి

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
092162025097	బండారి ప్రభాకర్
092162033948	అశోక్ కుంజ
092162035423	అశోక్ కుంజ
092162035443	రవి అంగోతు
శాఖ పేరు: నారాయణ పేట	
753562001863	గొల్ల లింగమ్మ
753562002077	మొహమ్మద్ సాదిక్
753562002084	అబ్దుల్ మియా
శాఖ పేరు: నిర్మల్	
153362013766	పెద్దన్న యేటకర్ల
శాఖ పేరు: నిజామాబాద్	
653162007798	కవిత
శాఖ పేరు: సంగారెడ్డి	
131257000300	పట్లోల జగన్‌రెడ్డి
131257000149	అడుసుమిల్లి పూర్ణచందు
131262009587	కుంకుమ సురేష్
శాఖ పేరు: సంజీవరెడ్డి నగర్ మెయిన్	
236362001951	పెరబోతుల జీవన్‌కుమార్
శాఖ పేరు: సత్తుపల్లి	
792562000350	మరికంటి పవన్ కళ్యాణ్
శాఖ పేరు: సిద్దిపేట	
069157000050	మర్క మణికంఠ
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363262007094	బూరుగుపల్లి శివకృష్ణ
363257000048	బలగం అమరేంద్ర రావు
శాఖ పేరు: తాండూర్	
379857000109	శ్రీనివాస్
379862008973	శ్రీనివాస్
శాఖ పేరు: ఉప్పల్	
222362001271	కె భాగ్యలక్ష్మమ్మ
222357000060	మమతా రెడ్డి గరి
శాఖ పేరు: ఉత్నూరు	
222462000729	శేఖర్ శేఖర్
శాఖ పేరు: వెల్దుర్తి	
221362000894	నవీన్ కొరమ్
221362001586	దోమ నరేందర్
శాఖ పేరు: వరంగల్ - కాజీపేట్ రోడ్	
230362003876	ముత్తినేని ప్రవీణ్
శాఖ పేరు: జహీరాబాద్	
083662016760	మొహమ్మద్ వాజిద్
083662016758	మొహమ్మద్ వాజిద్
శాఖ పేరు: భోపాల్ - లాల్‌ఘాటీ	
118962001215	సంధ్య చౌహాన్
శాఖ పేరు: ఎమ్పవా	
103662001396	సంధ్య చౌహాన్
శాఖ పేరు: పాలకొల్లు	
070562007064	రవి కుమార్ కొల్లబతుల
శాఖ పేరు: తిరుపూరు	
395962001807	షేక్ ఇమామ్‌సాహెబ్

తేది : 08.10.2025
ప్రదేశం: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, వికారాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, మెదక్, సంగారెడ్డి, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, జోగులాంబ (గద్వాల్), మహబూబ్‌నగర్, నారాయణపేట్, సాగర్‌కర్నూల్, వనపర్తి, నిజామాబాద్, ఖమ్మం, నిర్మల్, ఆదిలాబాద్, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, యాదాద్రి భువనగిరి
సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ఎంఈవో కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న డీఈవో దక్షిణమూర్తి

తొర్రూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోనే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణమూర్తి అన్నారు. మంగళవారం తొర్రూరులోని ఎమ్మార్సీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పార్ట్ 2 పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, అకాడమిక్ క్యాలెండర్, విద్యా బోధన, తదితర అంశాలపై కూలంకుషంగా తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో హాజరుశాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు విద్యాభ్యసన పెంపు, ప్రణాళికాబద్ధమైన బోధన చేపట్టాలని, డిజిటల్ ఎక్విప్‌మెంట్ సమర్థవంతంగా ఉపయోగించాలని ఆదేశించారు. అనంతరం బెస్ట్ అవాలబుల్ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు నమోదు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో బుచ్చయ్య, సిబ్బంది మల్లేష్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

వైరల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మరిపెడ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : వైరల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ఆశా వర్కర్లకు వైరల్ ఫీవర్, వ్యాధుల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, క్షయ, కుష్ఠు మొదలైన రోగాలకు స్థానికం చేపట్టాల్సి వైద్య చికిత్సలపై వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సీహెచ్‌వో కమల, సిరి, సాయిశ్రీ, అఖిల, జాన్సీ ఉపేంద్ర, సతీశ్, కృష్ణ సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మీకుమారి, మాధవి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

డీఎస్పీగా ఎంపికైన విజయ్‌కుమార్‌కు సన్మానం



విజయ్‌కుమార్‌ని సత్కరిస్తున్న ఆర్లగడ్డ తండా యువకులు

మరిపెడ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : గ్రూప్-1 ఫలితాలలో డీఎస్పీగా ఎంపికైన మరిపెడ మునిసిపాలిటీ ఆర్లగడ్డతండాకు చెందిన విజయ్‌కుమార్‌ని ఆ తండా యువకులు సోమవారం రాత్రి సన్మానించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి డీఎస్పీగా ఎంపిక కావడంతో ఆర్లగడ్డతండా ప్రజలకు ఎంతో సంతోషంగా ఉందని యుకులు అభిప్రాయపడ్డారు. విజయ్‌కుమార్‌ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు జాటోత్ రవి, సురేశ్, ధరావత్ రవి, నరేశ్, మోహన్, కోట్యా గణేశ్, శ్రీధర్, ఉదయ్, రాజు, విజయ్, బాధర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి

చిన్నగూడూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : రాబోయే స్థానిక ఎన్నికల్లో యువ తకు 20శాతం అవకాశం కల్పించాలని డోర్నకల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శాగంటి సందీప్ మంగళవారం తెలంగాణ యువజన రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ఉన్న ఉత్సాహవంతమైన యువత జాబితాను అందజేశారు. పార్టీ భవిత యువత పై ఆధారపడి ఉందని అవకాశమిస్తే కాంగ్రెస్ మరింత బలోపేతం చేయడా నికి వీలుంటుందని రాష్ట్ర నాయకత్వానికి వివరించినట్లు ఆయన తెలిపారు.

స్థానిక పోరులో బీఆర్ఎస్‌దే విజయం

● మాజీ మంత్రి డీఎస్.రెడ్యానాయక్



మాట్లాడుతున్న మాజీ మంత్రి రెడ్యానాయక్

మరిపెడ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పోరులో బీఆర్ఎస్‌దే విజయమని మాజీ మంత్రి డీఎస్.రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మరిపెడబంగ్లాలోని భార్గవ్ ఫంక్షన్‌హాల్‌లో మరిపెడ మండల స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరుగగా రెడ్యానాయక్ హాజరై మాట్లాడారు. ఇరువై నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యేపై రెడ్యానాయక్ విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీల భాకీ కార్డులను ఇంటింటికి అందచేసి ఓట్లకు వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలను జాగృతం చేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలను కోరారు. స్థానిక ఎన్నికలను గెలుపే లక్ష్యంగా తీసుకొని ఏ ఊరికి ఆ ఊరు బీఆర్ఎస్ శ్రేణులు సమావేశాలు జరిపి అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని జడ్పీటీసీలు, ఎంపీటీసీలను బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుచుకోవడం ఖాయమన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, అచ్యుత్‌రావు, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, గుగులోత్ వెంకన్న, తాళ్ల పెల్లి శ్రీనివాస్, రఘు, జర్పుల కాలునాయక్, సీహెచ్ ప్రభాకర్, రాంబాబు, రవీందర్‌నాయక్, గండి మహేశ్, అజ్మీరా రెడ్డి, దిగిజర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే యువతకు గుర్తింపు

చిన్నగూడూరు (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌తోనే యువతకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం ఉగ్గంపల్లి రెడ్యా స్వగృహంలో దంతాలపల్లి మండలం వేములపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు కార్యక్రమంలో ఆయూబ్, శ్రీకాంత్, మహేష్, మనోజ్, చరణ్, యాకయ్య సురేష్, గణేష్ ఉన్నారు.

మూడేళ్లుగా రాని నిధులు

● బీఏఎస్ స్కీమ్ పాఠశాలలకు అందని ఉపకార వేతనాలు

● మంజూరయ్యే వరకు రావద్దంటున్న యాజమాన్యాలు



జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు వినతి పత్రం అందిస్తున్న పాఠశాలల యాజమాన్యాలు (ఫైల్)

తొర్రూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు ప్రైవే టు బడుల్లో ఉచిత విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బెస్ట్ అవాలబుల్ పథకం సరిగా అమలు కావడంలేదు. గత మూడేళ్లుగా నిధులు రాకపోవడంతో ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను తరగతి గదులకు అనుమతించడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 32 పాఠశాలలు ఉండగా వాటిల్లో 3500 మంది పేద బడుగు, బలహీన విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఆ పాఠశాలలకు నిధులు ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులను తరగతి గదులకు అనుమతించని పరిస్థితి ఏర్పడింది. దీనిలో భాగంగా 6వ తేదీ సోమవారం కొన్ని పాఠశాలలు బంద్‌ను పాటించాయి. ప్రభుత్వం ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడంతో ఉపాధ్యాయులకు వేతనాలు, భోజనవసతి కల్పించలేకుండా పోతున్నామని, బీఏఎస్ పాఠశాలల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థులను పాఠశాలలకు అనుమతించకపోతే ఎలా అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు సహకరించాలని యాజమాన్యాలు కోరుతున్నాయి. ప్రభుత్వం బకాయిలు చెల్లించి విద్యార్థులను చదువుకునేలా ఏర్పాట్లు చేయాలని యాజమాన్యాలు అంటున్నాయి.

హాస్టల్ విద్యార్థికి 42వేలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 32 పాఠశాలల్లో 3500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి ప్రభుత్వం 1 నుంచి 5వ తరగతి చదివే వారికి రూ.27వేలు, 6 నుంచి 10వ తరగతి చదివే వారికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, భోజనం కింద రూ.42 వేలు చెల్లిస్తుంది. 2022-23 సంవత్సరం నుంచి నిధులు విడుదల కావడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో కొత్తగా ఎంపికైన విద్యార్థులను ఆయా యాజమాన్యాలు తరగతుల్లోకి అనుమతించ లేదు. గతంలో ఉన్న విద్యార్థుల నే రెన్యువల్ చేసి వారికి విద్యాబోధన అందిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.15 కోట్లు బకాయిలు ఉన్నట్లు పాఠశాల యాజమాన్యాలు అంటున్నారు.

బకాయిలు విడుదల చేయాలి

● హనుమాండ్ల దేవేందర్ రెడ్డి, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వం ఏటా ఏప్రిల్‌లో బీఏఎస్ పాఠశాలల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్‌లు జారీచేస్తుంది. మే నాటికి ప్రవేశాల ప్రక్రియ పూర్తయి సీటు సాధించిన ఎస్సీ ఎస్టీ విద్యార్థులు జూన్ నుంచి తరగతులకు హాజరవుతారు. కానీ, గత 3 సంవత్సరాలుగా నిధులు విడుదల చేయకపోవడంతో బుక్స్, భోజనవసతి కష్టంగా మారింది. ఒక్కో పాఠశాలకు ప్రభుత్వం రూ.రెండుకోట్ల పైన బకాయిలు చెల్లించాల్సి ఉంది. అప్పులు తెచ్చి పాఠశాలలను నడపాలంటే భారంగా మారింది. బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందనలేదు. ఈసంవత్సరం జూన్ 20న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తెలుపగా 15 రోజుల్లో బకాయిలు చెల్లిస్తామన్నారు. కానీ, చెల్లింపులు జరగలేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి బకాయిలు చెల్లించాలి.

న్యాయమూర్తిపై దాడి హేయనీయం



విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

తొర్రూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై రాకేష్ కిషోర్ అను మతోన్మాద న్యాయవాది బూటు విసిరి దాడి చేయడం హేయనీయమైన చర్యని తొర్రూరు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గణపురం రామకృష్ణ అన్నారు. దాడికి నిరసనగా మంగళవారం విధులు బహిష్కరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాన న్యాయ మూర్తిపై దాడి అంటే రాజ్యాంగంపై దాడి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఒక వ్యక్తి చర్య మాత్రమే కాదు అతడి వెనుక మత ప్రేరేపిత అసాంఘిక శక్తులు ఉన్నాయని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు అశోక్, నాగరాజు, ప్రవీణ్ రాజు, రఘురామ్‌రెడ్డి, లాలు, వెంకన్న, మధుసూదన్, భాస్కర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, నాగేష్, కృపావతి, ప్రవీణ్ ఉన్నారు.

● చిన్నగూడూరు (ఆంధ్రజ్యోతి): చీఫ్ జస్టిస్ రామకృష్ణ గవాయ్‌పై దాడి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గునిగంటి మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గుండంరాజుపల్లిలో జస్టిస్‌పై దాడికి యత్నించిన వ్యక్తి దిష్టి బొమ్మను సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు, కార్యక్రమంలో గ్రామ సీపీఎం కార్యదర్శి సుధాకర్, నాయకులు వీరన్న, వీరయ్య విరమల్లు, లింగన్న, శ్రీను, మధు పాల్గొన్నారు.

కుటుంబసమస్యలతో ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న కిషన్

తొర్రూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం తొర్రూరులో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని హరిపిరాల శివారు అమర్‌సింగ్ తండాకు చెందిన బాదావత్ కిషన్ ఆత్మహత్యకు యత్నించాడు. గుర్తించిన స్థానికులు ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కిషన్‌కు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. కిషన్ పెద్ద కుమార్తెకు గతంలో వివాహం జరిగింది. కానీ, ఇటీవల మరో వ్యక్తితో ప్రేమలో పడింది. దీంతో కిషన్ కూతురుపై ఆగ్రహం వ్యక్తం చేయగా తన తండ్రి నుంచి తనకు రక్షణ కావాలని తొర్రూరు పోలీసులను ఆశ్రయించగా కిషన్ స్టేషన్‌కు వచ్చి ఆవరణలో ఉన్న తన కుమార్తెపై చేయి చేసుకోగా పోలీసులు అడ్డుకుని బయటకు పంపారు. దీంతో మనస్థాపం చెందిన కిషన్ పోలీసు స్టేషన్ బయటకు వచ్చి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. దీనిపై ఎస్సై ఉపేందర్‌ను వివరణ కోరగా కిషన్ కుమార్తె ప్రేమించిన వ్యక్తిపై గతంలోనే కేసు నమోదు కాగా విచారణ కొనసాగుతుందని, రక్షణ కోసం స్టేషన్‌కు వచ్చిన వారికి రక్షణ కల్పిస్తామని తెలిపారు. కిషన్ కుమార్తెపై దాడికి యత్నించడం వల్లే అడ్డుకున్నామని, ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

భూ నిర్వాసితులకు పరిహారం అందించేందుకు కృషి

● అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్

డోర్నకల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ-నాగ్‌పూర్ మధ్య నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. మంగళవారం వెన్నారం, కన్నెగుండ్ల, పెరుమాండ్ల సంకీస గ్రామాల రెవెన్యూ పరిధిలో రైతులు కొందరికి సరైన పత్రాలు లేనందున పరిహారంలో జాప్యం జరిగిందని అన్నారు. ఆయా రైతులు వారికి సంబంధించిన భూ యాజమాన్య హక్కుపత్రాలను డోర్నకల్ తహసీల్దార్ కార్యాలయంలో అందించాలన్నారు. సరైన పత్రాలు ఉన్న రైతులందరికి త్వరలోనే పరిహారం అందించనున్నట్లు చెప్పారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది సంబంధిత పత్రాలను త్వరగా పరిశీలించి కార్యాలయంలో అందించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట డోర్నకల్ తహసీల్దార్ ఇమ్మాన్యుయేల్, డీటీ వీరన్న, ఆర్ఐ. యాసిన్, సిబ్బంది పాల్గొన్నారు.

కాటారంలో చెక్‌పోస్ట్ ప్రారంభించిన సీసీఎఫ్



చెక్‌పోస్ట్ వద్ద లారీ డ్రైవర్‌కు రశీదును అందిస్తున్న సీసీఎఫ్ ప్రభాకర్

కాటారం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రం శివారులో జాతీయ రహదారి 353(సీ)పై అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. అడవుల సంరక్షణ కోసం గ్రీన్ ట్యాక్స్ పేరిట ఇసుక లారీల నుంచి అటవీ సెస్‌ను వసూలు చేసేలా అధికారులు చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. డీఎఫ్‌వో నవీన్‌రెడ్డి, ఎఫ్‌డీవో సందీప్‌రెడ్డితో కలిసి సీసీఎఫ్ చెక్‌పోస్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక లారీల నుంచి పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ ట్యాక్స్ పేరిట రూ.200 చొప్పున సెస్ వసూలు చేస్తారని తెలిపారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది రాత్రి, పగలు చెక్‌పోస్ట్ వద్ద ఉండి ట్యాక్స్ వసూలుతో పాటు అటవీ ఉత్పత్తుల స్మగ్లింగ్‌ను నిరోధించడానికి చర్యలు చేపడతారన్నారు. అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి షిఫ్టుల వారీగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. 2017 ఏప్రిల్‌లో అప్పటి కలెక్టర్ మురళి, డీఎఫ్‌వో రవికిరణ్ ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని ఇసుక, కంకర లారీలు, సరుకుల రవాణా పెద్ద వాహనాల నుంచి రూ.50చొప్పున సెస్ వసూలు చేయడానికి చెక్‌పోస్ట్‌ను నిర్మించారు. కలెక్టర్, డీఎఫ్‌వో సంయుక్త ఖాతాలో సెస్ డబ్బులు జమచేయగా సుమారు రూ.2కోట్లకు పైగా నిధులు వసూలైనట్లు సమాచారం. కొన్ని సంవత్సరాలు చెక్‌పోస్ట్‌ను నిర్వహించి అకస్మాత్తుగా తనిఖీలు, సెస్ వసూలు నిలిపేశారు. సుమారు 6ఏళ్ల అనంతరం చెక్‌పోస్ట్‌ను పునరుద్ధరణ చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఎఫ్ఆర్వో రవి, డీఆర్వో రాజేశ్వర్, ఎఫ్ఎస్‌వోలు ఆనంద్, వరుణ్, ఎఫ్‌బీవోలు, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమమే సర్కారు లక్ష్యం



పాలకుర్తిలో మాట్లాడుతున్న దీపక్ జాన్

పాలకుర్తి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో క్రిష్టియన్ మైనారిటీల సంక్షేమం ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర క్రిష్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాస్టర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా దీపక్‌జాన్ హాజరై మాట్లాడారు. దేశంలో పాస్టర్లతో సమావేశం ఏర్పాటుచేసింది. తెలంగాణ ప్రభుత్వం ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నని అన్నారు. రాష్ట్రంలో క్రిష్టియన్ మైనారిటీల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అర్హులైన నిరుపేద పాస్టర్లకు ఇందిరమ్మ పథకంలో ఇళ్ల మంజూరి చేస్తోందన్నారు. నియోజకవర్గంలో నిరుపేదలైన పాస్టర్లు జాబితాను తయారు చేసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి అందచేయాలన్నారు. పాస్టర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడక్కడ దాడులు జరుగుతున్నాయని అన్నారు. వాటిని నివారించేందుకు పాస్టర్లు పోలీస్‌స్టేషన్‌లో మీ పూర్తి వివరాలతో సమాచారం సూచించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



శ్రీమతమ్మ (ఫైల్)

బయ్యారం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆటో ప్రమాదంలో మహిళ మృతి చెందింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కురవి మండలం సూదనపల్లి గ్రామానికి చెందిన తాటి పాముల శ్రీమతమ్మ (55) తన భర్త బిక్షపతితో కలిసి మూడు రోజుల క్రితం జగత్‌రావుపేటలోని తన తల్లి గారి ఇంటికి వచ్చింది. మంగళవారం ఆటోలో 10 బస్తాల ధాన్యం తీసుకొని భర్తతో కలిసి తిరిగి బయలు దేరింది. ఈ క్రమంలో బయ్యారం మండలం పందిపడె గ్రామ సమీపంలోకి రాగానే ఎదురుగా వచ్చిన ట్రాలీ ఆటో అదుపుతప్పి వీరి ఆటోను ఢీకొట్టింది. దీంతో శ్రీమతమ్మ రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయలపాలైంది. హుటాహుటీన ఆమెను జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె భర్త బిక్షపతి, ఆటో డ్రైవర్ వీరన్న ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితురాలి కుమారుడు ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డెంగీ లక్షణాలతో యువకుడి మృతి



మహేశ్(ఫైల్)

లింగాలఘణపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): డెంగీ లక్షణాలతో యువకుడు మృతిచెందిన ఘటన మంగళవారం జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం మాణిక్యాపురంలో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రాగం రాంనర్సయ్య-పూలమ్మ దంపతులకు రాగం మహేశ్(23) ఏకైక కుమారుడు. ఇంటర్ వరకు చదువుకుని, తర్వాత చదువు ఆపేసి తమకున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటున్నాడు. కాగా, వారం రోజుల నుంచి మహేశ్ తీవ్ర జ్వరంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. రక్తకణాల సంఖ్య 20వేలకు పడిపోయింది. మెరుగైన వైద్యం కోసం నాలుగురోజుల క్రితం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఒక్కగానొక్క కుమారుడు మహేశ్ మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

తల్లి హత్య కేసులో కుమారుడికి జీవిత ఖైదు

మొగుళ్లపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): తల్లి హత్య కేసులో కుమారుడికి జీవిత ఖైదు విధిస్తూ భూపాలపల్లి జిల్లా సేషన్ కోర్టు న్యాయవాది రమేష్ బాబు మంగళవారం తీర్పు చెప్పారు. ఈ మేరకు మొగుళ్లపల్లి ఎస్సై బి.అశోక్ తెలిపారు. మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాలకు చెందిన అప్పం సమ్మక్కకు ముగ్గురు కుడుకులు. వీరిలో అప్పం రాజ్‌కుమార్ పెద్దవాడు. ఇటీవలే డిగ్రీ పూర్తి చేశాడు. తల్లి సమ్మక్క చిన్న కొడుకులను బాగా చూసుకుంటోందని తనను మాత్రం పట్టించుకోవడం లేదని రాజ్‌కుమార్ కోపం పెంచుకున్నాడు. తల్లిని చంపేసి ఆస్తి మొత్తాన్ని ఒక్కడే స్వాధీన పర్చుకోవాలనే ఉద్దేశంతో జూలై 26న తల్లిను రోకలిబండతో కొట్టి చంపాడు. దీంతో మృతురాలి చిన్న కుమారుడు అశోక్ కుమార్ అప్పట్లో ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చిట్యాల సీఐ డి.మల్లేష్ చార్జిషీట్ దాఖలు చేయగా నిందితుడిని మంగళవారం భూపాలపల్లి కోర్టులో హాజరుపర్చారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన జడ్జి నిందితుడికి శిక్షను ఖరారు చేశారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి: ఎంఈవో


డోర్నకల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విధుల్లో చేరిన ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని డోర్నకల్ ఎంఈవో లక్ష్మా అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ భవన్‌లో సర్వీస్ బుక్‌లలో వారి పేర్ల నమోదు చేశారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వివేక్, ఎండి.అబ్దుల్ అజీజ్, శివప్రసాద్, లక్ష్మిప్రసాద్, సోమనబోయిన శ్రీనివాస్, తేజశ్రీ, సతీష్, రాజశేఖర్, నాగరాణి, త్రివేణి, హరిత, సందీప్, నరేందర్‌లు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి

డోర్నకల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెరుమాండ్ల సంకీసలో మంగళవారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజాసమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శెట్టి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యుడు బొమ్మిన అశోక్‌కుమార్, మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్, కమిటీ సభ్యులు జాగర్లముడి ప్రసాద్, బొబ్బ లక్ష్మి, కొడవళ్ల సైదులు, పి.వెంకట్రాములు, గండు రవి, దేవేందర్, ఎండి.నవాబ్, అనగాని శ్రీనివాస్, బత్తిన శ్రీను పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను ఆదరించండి

కురవి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు చేసే కమ్యూనిస్టులను ఆదరించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. కురవిలో మంగళవారం సీపీఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీలకు వ్యతిరేకంగా కలిసివచ్చే శక్తులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామన్నారు. బీజేపీ పాలనలో వ్యవస్థలపై దాడులు పెరిగిపోయాయని విమర్శించారు. ఈ సమావేశంలో తురక రమేష్, కర్నం రాజన్న, దొంతు రాంమ్మూర్తి, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, రామగోని రవి, కలగూర నాగరాజు, బొల్లం ఉప్పలయ్య, నిలుగొండ నాగేశ్వర్‌రావు, బొల్లు వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



WANTED
★ Telecallers in Education Sector Salary 6,000-8,000/- Full/Part Time, work from Office. Incentives 5,000 to 10,000/- per Addmission. Cont :- 9908432153
AJW-6654

WANTED
★ Medical Shop Boys(Exp), Lab-Techinicians (Exp) Dialasis Technicians(Exp) System Operators (Ex) in Hospital/Insurances Cont: Guardian Hospital Wgl. 2 to 3pm
AJW-574

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు టెలికాలర్స్ మరియు సిస్టమ్ అపరేంటింగ్, రిసెప్షనిస్ట్ కావలెను. జీతం: 8,000/-, 10,000/-. సం॥ప్ర॥ 9666336163
AJW-243444

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జేంటుగా కావలెను. జీతం : 12,000/, 14,000. సం॥ప్ర॥ 9000463426
AJW-243444

సబ్సిడిపై సోలార్, డ్రిప్ పరికరాలు
★ సోలార్. డ్రిప్ పరికరాలు సబ్సిడిపై లబించును, సోలార్‌తో విద్యూత్ బిల్లు జీరో చేసుకోగలరు. సం॥ప్ర॥ 9441460636
AJW-243440

HOUSE FOR SALE
★ కేవలం రూ॥38 లక్షలకే డబుల్ బెడ్‌రూం హౌస్ EMI పద్ధతిలో అమ్మబడును. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. సం॥ప్ర॥ 7995514411
AJW-243520

PLOT FOR SALE
★ వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కి కేవలం 1 కి.మీ.దూరంలో KUDA Layout Plots అమ్మకానికి కలవు. వెంటనే ఇండ్లు కట్టుకోవచ్చు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలవు. సం॥ప్ర॥ 9573689941
AJW-243520

COURIER SERVICES
★ Abroad Pickle Packing Service Available. Cell: 9494934870, 9000458971
AJW-243468

BUSINESS OFFER
★ Pharma Franchisee, Qly:- Inter Above, Low Investment, High Profits, Headquaters :- WGL, HNK, PARKAL, Narasampet, MHBD, JGN, TRR, MULUGU. Cell.No:- 9849571995
AJW-6652

CHANGE OF NAME
★ I, BANDI RADHIKA W/o. BANDI MURALIDHAR (Old Name), H.No: 4-5-95, Doctor Street Mahabubabad, Dist : Mahabubabad, T.G.Pin: 506101, I Have Changed my Name as RADHIKA ONTEDDU W/o. BANDI MURALIDHAR (New Name) for all future purposes
AJW-243519


ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273 9985411677
వరంగల్ 9949638376 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9949638376
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు. చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతి ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ఆరోగ్యశ్రీతో దందా

- కో పేమెంట్ పేరుతో ప్రైవేటు ఆస్పత్రుల వసూళ్లు
- స్టంట్ల పేరుతో రోగుల నుంచి దోపిడీ
- ఆర్థోలో టైటానియం ప్లేట్ల పేరుతో మాయ
- పట్టించుకోని ఆరోగ్యశ్రీ అధికారులు



వరంగల్ మెడికల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ సేవల్లో అవకతవకలు రాజ్యమేలుతున్నాయి. పేరుకే ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యంగా కనబడుతున్నప్పటికీ.. తెర వెనుక అమ్యామ్యాలు ఇస్తేనే వైద్యులు చికిత్స చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 25 ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు 72 ప్రయివేట్ నెట్‌వర్క్ ఆస్పత్రులను కలుపుకొని మొత్తం 97 ఆస్పత్రుల్లో వివిధ విభాగాల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుతున్నాయి. ఇందులో ప్రధానంగా హనుమకొండ జిల్లాలో ఐదు ప్రభుత్వ ఆస్పత్రులు, 45 ప్రయివేట్ ఆస్పత్రులు కలుసుకొని 50 ఆస్పత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు పొందుతున్నారు. వరంగల్ జిల్లాలో ప్రభుత్వ 5, ప్రయివేట్ 14, జనగామ జిల్లాలో ప్రభుత్వ 6, ప్రయివేట్ 4, జయశంకర్ భూపాపల్లిలో ప్రభుత్వ 3, ప్రయివేట్ 2, మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ 3, ప్రయివేట్ 7, ములుగు జిల్లాలో కేవలం మూడు ప్రభుత్వ ఆస్పత్రులలో మాత్రమే ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగుతున్నాయి. సహజంగా పేద రోగులు ఏ సమస్య వచ్చినా ఆరోగ్యశ్రీ ఉందనే నమ్మకంతో వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రులను సందర్శిస్తుంటారు. కానీ ఆరోగ్యశ్రీలోని కొన్ని నెట్‌వర్క్ ఆస్పత్రులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ చికిత్స పేరుతో కొన్ని ప్రయివేట్ ఆస్పత్రులు మరో దందాకు తెరలేపాయి. అదే కో పేమెంట్.

కో పేమెంట్

కో పేమెంట్ అంటే.. ఒక చికిత్స గానీ, ఆపరేషన్ గానీ ఆరోగ్యశ్రీలో నిర్వహించే వెసులుబాటు ఉంటుంది. ఇది కొన్ని ప్రయివేట్ ఆస్పత్రులకు వరంగా మారింది. హనుమకొండ జిల్లాకు చెందిన నర్సయ్య అనే ఒక వ్యక్తి గుండె సంబంధిత వ్యాధితో సుబేదారిలోని ఓ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి ఇటీవల వెళ్లారు. అంజియో పరీక్ష నిర్వహించాక రెండు స్టంట్లు వేయాల్సి ఉంటుందని అక్కడి వైద్యులు వివరించారు. ఆరోగ్యశ్రీ కింద రెండు స్టంట్లకు రూ.85 వేలు మాత్రమే వస్తాయని వైద్యులు సూచించారు. ఈ స్టంట్లు ఇండియాకు సంబంధించినవని, నాసిరకంగా ఉంటాయని రోగికి కౌన్సెలింగ్ చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా వేసే స్టంట్లకు లైఫ్ ఉండదంటూ నమ్మబలికారు. ఇలా మాయమాటలు చెప్పి యూఎస్ స్టంట్ల పేరుతో మరో రూ.లక్ష అదనంగా కోపేమెంట్‌గా తీసుకున్నారు. ఇలా కొన్ని ఆస్పత్రులలో ఈ కోపేమెంట్‌ల దందా కొనసాగుతోంది. కానీ డిశ్చార్జి సమ్మరీలతోపాటు రోగి కేస్‌షీట్‌లో మాత్రం ఆరోగ్యశ్రీ కిందనే స్టంట్లు వేసినట్లు నమోదు చేశారు. అదనంగా రూ.లక్ష తీసుకొని ఆరోగ్యశ్రీ కింద స్టంట్ వేశారని ప్రశ్నించిన నర్సయ్యకు చేదు అనుభవమే ఎదురైంది. అసలు ఇండియన్ స్టంట్ వేశారో, యూఎస్ బ్రాండ్ స్టంట్ వేశారో అర్థం కాక నర్సయ్య తలబాదుకుంటున్నారు.

రశీదు ఇవ్వరు..

కో పేమెంట్ పేరుతో వసూలు చేస్తున్న వేలాది రూపాయలకు కొన్ని ప్రయివేట్ ఆస్పత్రులు ఎలాంటి రశీదులు కూడా ఇవ్వడం లేదని బాధితులు వాపోతున్నారు. కనీసం డిశ్చార్జి సమ్మరీలో కూడా ఏ రకమైన స్టంట్ అనేది స్పష్టంగా చెప్పడం లేదని బాధితులు చెబుతున్నారు. నగరంలోని 8 ప్రయివేట్ ఆస్పత్రులతోపాటు ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో స్టంట్ల సేవలు అందిస్తున్నారు. కొంద రు వైద్యులు ఆరోగ్యశ్రీ కలిగిన వ్యక్తులను ప్రయివేట్ వైపునకు దారి మళ్లిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి ఆర్థో విభాగంలో టైటానియన్ ఇంప్లాట్స్ పేరుతో వేల రూపాయలు గుంజుతున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా పక్షవాత రోగులకు ఎంఆర్ఐ స్కాన్ ఉచితంగా చేయాల్సి ఉన్నప్పటికీ సుమారు రూ.6వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం.

ఆరోగ్యశ్రీ అధికారుల మౌనం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం అధికారులను నియమించారు. ఈ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వర్తిస్తూ ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతపర్చాల్సిన అవసరం ఉంటుంది. కానీ సదరు అధికారులు.. ఏమాత్రం ప్రయివేట్ ఆస్పత్రుల వైపు చూడటం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనికి నెలనెలా సదరు ఆస్పత్రుల నుంచి రూ.10లక్షలకు పైగా మామూళ్లను స్వీకరిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఆరోగ్యశ్రీ సేవలు అందించని ఆస్పత్రుల నుంచి కూడా 'మీ అనుమతులను డిలిస్ట్ చేస్తాం..' అంటూ అక్రమమార్గంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీరంతా ఆరోగ్యశ్రీ అధికారులుగా కొనసాగుతూ అనారోగ్య సంపాదనకు పునాదులు వేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా విజిలెన్స్‌తోపాటు ఏసీబీ అధికారులు రికార్డులను పరిశీలిస్తే భారీ మొత్తంలో నెల నెలా చేతులు మారుతున్నట్లు స్పష్టమవుతుందని ఆరోగ్యశ్రీ బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ధాన్యం కొనుగోళ్ల పేరిట స్వాహా

- కాట్రపల్లిలో రూ.94 లక్షలు మాయం?
- సివిల్ సప్లయీస్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు

శాయంపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంతోపాటు కాట్రపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భారీ అవినీతి జరిగినట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు సివిల్ సప్లయీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశాల మేరకు సివిల్ సప్లై, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమ, మంగళవారాలు సంయుక్తంగా మండల సమాఖ్య కార్యాలయంలో విస్తృతంగా తనిఖీలు చేసి సంబంధిత అధికారులను విచారణలు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. శాయంపేట, కాట్రపల్లి గత రబీ సీజన్ వరి కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు ధాన్యం లేకుండానే ట్రక్ షీట్లు రాసి, ఆన్‌లైన్ ఎంట్రీ చేయడం, మిల్లర్ దిగుమతి లేకుండానే మిల్లులలో దిగుమతి అయినట్లుగా ఆన్‌లైన్ ఎంట్రీలు చేయడంతో చెల్లింపులు జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకుగాను మండలానికి సంబంధం లేని వారికి సుమారు రూ.94 లక్షలు చెల్లింపులు అయినట్లు విశ్వసనీయ సమాచారం. ఇందుకుగాను మిల్లర్‌పై కేసు కూడా నమోదైనట్లు తెలిసింది. ఈ తతంగానికి సంబంధించి సెంటర్ నిర్వాహకులు, మండల వ్యవసాయ అధికారి గంగాజమున, ఏఈవో అర్చన, ఏపీఎం వేణుగోపాల్‌రావులను ఒక్కొక్కరిగా విచారణ చేసి, వారి వాగ్మూలాలను రాయించుకున్నట్లు సమాచారం. దీనిపై అధికారులను సంప్రదించగా ఇట్టి వివరాలు గోప్యంగా ఉంచుతూ, సాధారణ తనిఖీలు చేశామని మాట దాటవేశారు. ఈ తనిఖీలలో హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ టీం, సివిల్ సప్లయీస్ డీఎం మహేందర్, డీటీలు భద్రునాయక్, సదానందం పాల్గొన్నారు.

ఇదేం నిర్మాణం!?

- కడుతుండగానే కూలిన అంగన్‌వాడీ భవనం పిల్లర్



పడిపోయిన అంగన్‌వాడీ భవన నిర్మాణ పిల్లర్

గీసుగొండ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపురం గ్రామ శివారులోని గట్టుకిందిపల్లెలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనం నిర్మాణ దశలో ఉండగానే ఓ పిల్లర్ పడిపోయింది. నాణ్యత లోపం వల్లనే ఓ పిల్లర్ పడిపోగా మరో రెండు పిల్లర్ ఊగుతున్నట్లు గ్రామస్థులు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే ... గట్టుకిందపల్లెలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ.20 లక్షల ఈజీఎస్ నిధులు కొద్ది నెలల కిందట మంజూరయ్యాయి. దీంతో కొద్ది రోజుల కిందట భవన నిర్మాణం కోసం ఆరు పిల్లర్‌లతో చేపట్టారు. అయితే గుంతలు తీసిన అనంతరం ఫుట్టింగ్ చేశారు. అనంతరం 5 ఫీట్ల ఎత్తువరకు పిల్లర్లను లేపారు. కాగా, ఆదివారం పిల్లర్‌లు ఊగుతున్నాయని స్థానికులు కాంట్రాక్టర్‌కు తెలిపారు. అయితే పిల్లర్ గుంతలో పిల్లర్ చుట్టు మళ్లీ కాంక్రీట్ పోసి కొన్నింటిని గుంతను పూడ్చివేశారు. ఈ క్రమంలో ముందు భాగంలోని ఓ పిల్లర్ పూర్తిగా ఓ వైపు పడిపోయింది. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు పనులు నిలిపి వేయించినట్లు తెలిపారు. నాణ్యత లోపంతో భవనం కట్టి అంగన్‌వాడీ పిల్లల ఉసురు తీస్తారా అంటు స్థానికులు మండిపడుతున్నారు. ఈ విషయమై ఏఈని వివరణ అడుగగా నిర్మాణ పనులను ఆపించినట్లు చెప్పారు.

44 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు

- పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు నక్సల్ మంద రూబెన్
- రూ.8 లక్షల రివార్డు అందజేసిన సీపీ సన్‌ప్రీత్ సింగ్
- పలు ఘటనల్లో నిందితుడిగా ఉన్న రూబెన్



వివరాలు వెల్లడిస్తున్న సీపీ, వెనుకాల మావోయిస్టు రూబెన్

వరంగల్ క్రైం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): 44 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన మంద రూబెన్ అలియాస్ కన్నన్న, మంగన్న, సురేశ్ మంగళవారం పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఎదుట లొంగిపోయాడు. కమిషనరేట్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో సీపీ వివరాలు వెల్లడించారు.

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామానికి చెందిన రూబెన్ 1979లో అప్పటి ఆర్ఈసీలోని మెస్ విభాగంలో పనిచేశాడు. ఆ సమయంలో రాడికల్స్ యూనియన్ నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఆకర్షితుడయ్యాడు. మావోయిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, ఆర్ఈసీ పూర్వ విద్యార్థి నంబాల కేశవరావు పిలుపునందుకొని అజ్ఞాతంలోకి వెళ్లాడు. 1981 నుంచి 86వరకు నేషనల్ పార్కు దళ కమాండర్ లంక పాపిరెడ్డి నాయకత్వంలో దళ సభ్యుడిగా కుంట, బస్తర్ ప్రాంతాల్లో పనిచేశాడు. 1987లో ఏరియా కమిటీ సభ్యుడిగా పార్టీ నాయకత్వం నియమించింది. 1991లో అనారోగ్య కారణంగా చికిత్స కోసం కొత్తగూడెం వెళ్తున్న క్రమంలో చత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేసి జగదల్పూర్ జైలుకు తరలించారు. యేడాది అనంతరం రూబెన్ మరో ముగ్గురు ఖైదీలతో కలిసి జైలు నుంచి తప్పించుకున్నాడు. అనంతరం ఏరియా కమిటీ సభ్యుడిగా కుంట, అబూజ్‌మడ్ ప్రాంతాల్లో 1999 వరకు పనిచేశాడు.

అదే సంవత్సరం సెంట్రల్ కమిటీ సభ్యుడు రావుల శ్రీనివాస్ అలియాస్ రామన్న, గోపన్న నేతృత్వంలో బీజాపూర్ జిల్లా గుండ్రాయి గ్రామానికి చెందిన పొడియం భీమేతో రూబెన్‌కు వివాహం జరిగింది. డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్న సమయంలో 2005లో అనారోగ్యానికి గురికావడంతో పార్టీ ఆదేశాలతో గుండ్రాయి గ్రామంలో భార్య, పిల్లలతో నివాసం ఉంటూ కోళ్ల, గొర్రెల ఫారాలు నిర్వహిస్తూ స్థానిక గ్రామ కమిటీలతో కలిసి చురుకుగా పనిచేసే వాడు. అదే సమయంలో మావోయిస్టు నాయకులు, దళ సభ్యులకు షెల్టర్ కల్పిస్తూ, పోలీసుల కదలికలను మావోయిస్టులకు చేరవేసేవాడు. ఈ క్రమంలోనే ఆరోగ్యం సహకరించక పోవడం, మావోయిస్టులపై వ్యతిరేకత రావడం, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకం ద్వారా ప్రశాంతంగా జీవించొచ్చని లొంగిపోయారని సీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా రూబెన్‌పై ఉన్న రూ.8లక్షల రివార్డును అందజేశామన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్‌జోన్ డీసీపీ సలీమా, కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్‌రెడ్డి, ఏసీపీ జాన్ నర్సింహులు, కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పలు నేరాల్లో నిందితుడు

పోలీసులకు లొంగిపోయిన రూబెన్ పలు ఘటనల్లో నిందితుడిగా ఉన్నారు. కుంట దళసభ్యుడిగా పని చేసే సమయంలో పెద్ద కెడువాల్, పండోడు, పిడిమాల్, బండారిపాడు గ్రామాలకు చెందిన దళ సభ్యులతో కలిసి హత్యలు చేయడంతో పాటు ఎలమకొం దా గ్రామ సర్పంచ్‌ను హత్య చేసిన ఘటనలో నిందితుడు. 1988లో గొల్లపల్లి-మారాయిగూడ మార్గంలో పోలీసుల కాన్వాయ్‌పై మావోయిస్టులతో కలిసి 20 మంది సీఆర్‌పీఎఫ్ పోలీసులను దారుణంగా హత్యచేసి వారి ఆయుధాలను తీసుకపోయిన ఘటనలో నిందితుడిగా ఉన్నారు. 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడు గోపన్నతో కలిసి తుర్లపాడు పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసిన ఘటనలో పోలీసులు నిందితుడిగా చేర్చారు.

పెళ్లి కల చెదురుతోందని..

- జనగామ జిల్లాలో ప్రేమజంట ఆత్మహత్యాయత్నం
- ప్రియుడు మృతి.. చికిత్స పొందుతున్న ప్రియురాలు
- పెళ్లి చేసుకోవడానికి తరచూ ఆటంకాలతో మనస్తాపం

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇద్దరి మనసులు కలిశాయి.. పెళ్లి చేసుకుని ఆనందంగా జీవించాలని భావించారు.. ప్రియురాలిని సైతం ఇంటికి తీసుకొచ్చాడు.. ఇక పెళ్లి బాజా మోగిద్దామని భావించిన ప్రతీసారీ ఆ జంటకు ఏదోఒక ఆటంకం ఎదురైంది.. మూడునెలలుగా ఇదే దుస్థితి.. ఇక పెళ్లి కాదని భావించారేమో.. ఒకే సామాజిక వర్గానికి (దళిత)చెందిన వారు పురుగుల మందు తాగారు.. దీంతో ప్రియుడు మృతిచెందగా, ప్రియురాలు ఆస్పత్రిపాలైంది. ఒకే సామాజిక వర్గానికి (దళిత) ఈ విషాదకరమైన ఈ ఘటన జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండలో మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. తాటికొండకు చెందిన మారపాక అంజయ్య, రేణుక దంపతుల కుమారుడు మారపాక అన్వేష్(22) ఇంటర్ వరకు చదువుకొని గ్రామంలో ఉంటూ కూలి పనులు చేస్తున్నాడు. తల్లిదండ్రులూ కూలినాలి చేసుకుని జీవిస్తున్నారు. కాగా, హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఓ గ్రామానికి చెందిన 20ఏళ్ల యువతితో పరిచయం ఏర్పడింది. ఇంటర్ పూర్తి చేసి, హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆమె పని చేస్తోంది. యువతి తండ్రి రెండేళ్ల క్రితం మృతి చెందగా, తల్లి కూలీ పనులు చేస్తూ పోషిస్తోంది. సమీప బంధువుల ఫంక్షన్‌లో వీరికి పరిచయం ఏర్పడింది. ఇదిలాఉండగా ఒకే సామాజిక వర్గానికి(దళిత) చెందిన వారు కావడంతో అదిప్రేమగా మారింది.

3 నెలల క్రితం ఇంటికి తీసుకొచ్చి..

ఈ క్రమంలోనే మూడు నెలల క్రితం యువతిని అన్వేష్ తాటికొండలోని తన ఇంటికి తీసుకొచ్చాడు. వివాహం చేసుకునేందుకు సిద్ధమై కలి సి జీవిస్తున్నారు. అయితే వివాహం చేసుకోవడానికి పలుమార్లు ప్రయత్నించినా ఏదో ఒక అడ్డం కి ఎదురైంది. వినాయచవితి పండుగ, అన్వేష్ సోదరికి కుమారుడు జన్మించి చనిపోవడం, దసరా పండుగ, అన్వేష్ పాలివాళ్లు మృతి చెం దడం లాంటి అటంకాలు ఎదురయ్యాయి. పెళ్లికి సిద్ధమైన ప్రతీసారీ ఏదోఒక ఆటంకం వచ్చి ఆగిపోతుండటంతో మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలో పెళ్లి విషయమై సోమవారం ఇద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయని తెలుస్తోంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన జంట మధ్యా హ్నం 3గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డిమందు తాగారు.

పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన అన్వే ష్ తల్లి రేణుక... ఇద్దరూ కిందపడిపోయి ఉండటాన్ని గమనించి లబోదిబోమంటూ ఇంటిపక్కల వారిని పిలిచింది. వారు ఇద్దరినీ ఆటోలో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రికి, అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతున్న అన్వేష్ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. యువతి చికిత్స పొందుతోంది. అన్వేష్ తండ్రి అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి.వేణు తెలిపారు.

వస్తున్నారదిగో వారసులు...

(5వ పేజీ తరువాయి)

నడుస్తోంది. ఇదిలావుండగా ములుగు జడ్పీ స్థానం నుంచి సీతక్క మేనకోడలు భవాని పేరు కూడా వినిపిస్తోంది. ప్రతి ఎన్నికల్లో సీతక్కకు సహాయంగా భవాని పని చేస్తుందని, కుసుమ పోటీకి ఏమైనా సాంకేతిక సమస్యలు వస్తే భవానిని బరిలో దించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

ఇక జనగామ జడ్పీచైర్మన్ స్థానం ఎస్సీకి రిజర్వు చేశారు. రాజకీయ అరంగేట్రం కోసం ఎదురుచూస్తున్న జనగామ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు ప్రశాంత్‌రెడ్డి రిజర్వేషన్ కలిసిరాలేదు. దీంతో జడ్పీ వైస్‌చైర్మన్ పదవిని దక్కించుకుని క్రియాశీలక రాజకీయాల్లో ఉండాలనే ఆలోచనలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీంతో బచ్చన్నపేట జడ్పీటీసీ స్థానం నుంచి బరిలో దిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. కొమ్మూరి వారసుడిగా ప్రశాంత్‌రెడ్డి పరిషత్ ఎన్నికల బరిలో దిగుతారని ప్రచారం జరుగుతోంది.

వరంగల్ జడ్పీ చైర్మన్ ఎస్టీ జనరల్‌కు రిజర్వుడు అయింది. ఇక్కడ వారసుల దృష్టి పెద్దగా లేదు. అయితే నర్సంపేట జడ్పీటీసీ ఎస్టీ మహిళకు, ఖానాపూర్ జడ్పీటీసీ ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయ్యాయి. జడ్పీ చైర్మన్ కావాలంటే ఈ రెండు చోట్ల నుంచి జడ్పీటీసీగా ఎంపిక కావాల్సి ఉంది. ఈ రెండు జడ్పీటీసీ స్థానాలు నర్సంపేట నియోజకవర్గంలో ఉన్నాయి. ఇక్కడి నుంచి ఎవరు పోటి చేస్తారనేది క్యాడర్‌లో కూడా స్పష్టత లేదు. కాగా, పర్వతగిరికి చెందిన మాజీ జడ్పీటీసీ ఒకరు ఇక్కడి నుంచి కాంగ్రెస్ తరపున పోటి చేసేందుకు ఆసక్తి చూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది.

ఇక బీఆర్ఎస్‌లో కూడా వారసుల సందడి కనిపిస్తోంది. ప్రధానంగా పదేళ్లుగా రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉం టున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి కుమారుడు సిరికొండ ప్రశాంత్ ఈసారి బరిలో దిగుతారనే ప్రచారం జరుగుతోంది. భూపాలపల్లి జడ్పీ చైర్మన్ బీసీ జనరల్ కావటంతో భూపాలపల్లి జడ్పీటీసీగా పోటీ చేస్తారని సిరికొండ వర్గీయులు పేర్కొంటున్నారు.

మొత్తంగా నేతలు తమ రాజకీయ వారసులను పరిషత్ ఎన్నికల బరిలో దించేందుకు అడుగులు వేస్తున్నారనే చర్చ నడుస్తోంది. ఇప్పటికే కొందరికి అధిష్ఠానం ఆశీస్సులు లభించగా, మరికొందరు పదవి కోసం లాబీయింగ్ చేస్తున్నారు. దీంతో ఓరుగల్లు స్థానిక సంస్థల ఎన్నికల రసవత్తరంగా మారుతున్నాయి.

అలాగే భూపాలపల్లి జడ్పీ చైర్మన్ సీటుపై మాజీ మావోయిస్టు నేత గాజర్ల అశోక్ అలియాస్ ఐతూ దృష్టి పెట్టారనే వార్తలు గుప్పుమంటున్నాయి. చిట్యాల జడ్పీటీసీ స్థానం నుంచి పోటీకి సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. అలాగే జనగామ జడ్పీ చైర్మన్ సీటు స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి గత ఎన్నికల్లో ఓడిపోయిన శనిగపురం ఇందిర పేరు వినిపిస్తోంది. అలాగే మహబూబాబాద్ జడ్పీ చైర్మన్ పదవి నుంచి వేం నరేందర్ రెడ్డి కుమారుడు తప్పుకుంటే మరో నాయకుడు వెన్నం శ్రీకాంత్‌రెడ్డికి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది.

మహబూబాబాద్ తెరపైకి ఇద్దరు వారసులు..

మహబూబాబాద్ జడ్పీ చైర్మన్ స్థానం జనరల్‌కు కేటాయించారు. అయితే సీఎం సలహాదారుడు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి.. తన కుమారుడు వేం కృష్ణభార్గవ్‌రెడ్డిని బరిలో దించుతారనే ప్రచారం జరిగింది. అయితే తన సొంత మండలం కేసముద్రం జడ్పీటీసీ ఎస్టీ జనరల్‌కు రిజర్వుడు కావటంతో పోటీకి విముఖత చూపుతున్నారని తెలుస్తోంది. మహబూబాబాద్‌లో 18 జడ్పీటీసీలు ఉండగా, ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గంగారం జడ్పీటీసీ మాత్రమే జనరల్‌కు కేటాయించారు. దీంతో మహబూబాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుండా గంగారం నుంచి పోటీ చేయటంపై పెద్దగా ఆసక్తి చూపటం లేదని సమాచారం. నామినేషన్లకు సమయం ఉండటంతో నరేందర్ రెడ్డి తీసుకునే నిర్ణయంపై కేడర్‌లో ఉత్కంఠ నెలకొంది. అయితే వచ్చే ఏడాది అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో కేసముద్రం లేదా నెక్కొండ కేంద్రంగా కొత్త అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడుతుందని, అక్కడి నుంచి వేం తన వారసుడిని బరిలో దించుతారనే ప్రచారం జరుగుతోంది.

మహబూబాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ రేసులో మరో వారసురాలి పేరు తెరపైకి వస్తోంది. రెవెన్యూ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె సప్ని పేరు వినిపిస్తోంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి కోడలైన సప్నిని జడ్పీ పీఠంపై కూర్చోబెట్టి రాజకీయ అరంగేట్రం చేయించాలనే ఆలోచనలో వున్నట్లు తెలుస్తోంది. గార్ల జడ్పీటీసీ స్థానం జనరల్ మహిళకు రిజర్వు కావడంతో అక్కడి నుంచి సప్నిని బరిలోకి దించుతారని టాక్ వినబడుతోంది.

జస్టిస్ గవాయ్‌పై దాడి దుర్మార్గం

- న్యాయవాది రాకేష్ కిశోర్‌ను వెంటనే అరెస్టు చేయాలి
- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ వెంకటనారాయణ
- అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

వడ్డెపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సీజేఐ) బీఆర్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిశోర్‌ను వెంటనే అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్‌కూరపాటి వెంకటనారాయణ, భారత్ బచావో హనుమకొండ జిల్లా చైర్మన్ ఎస్. రామబ్రహ్మం, వరంగల్ జిల్లా చైర్మన్ దొమ్మాటి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. జస్టిస్ గవాయ్‌పై దాడిని నిరసిస్తూ విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా, నిరసన ప్రదర్శన నిర్వహించారు. భారత్ బచావో రాష్ట్ర నేత డాక్టర్ వెంగల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో వారితో పాటు టీపీఎస్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జనగాం కుమారస్వామి, ఎర్రగట్టుస్వామి, భారత్ బచావో నేతలు రాజ్‌మహ్మద్, టీపీఎఫ్ రాష్ట్ర నాయకురాలు బి. రమాదేవి, న్యూ డెమోక్రసీ నేత నున్నా అప్పారావు మాట్లాడారు. దేశంలో మతోన్మాద శక్తుల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని దుయ్యబట్టారు. దళితుడైన సీజేఐపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులంతా ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. ఈ ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు చారువాక, యాదాల రవీందర్, ఎం.కళ, అయూబ్ అలీ, అలి, కొంగా కుమారస్వామి, జుబేర్, సుబాన్, రమేష్‌చందర్, బ్రహ్మాచారి, ఓంబ్రహ్మం, మీర్జా అజీజుల్లా బేగ్, రంజిత్, రఘువీర్, వాంకుడోత్ వీరన్న, నయీమొద్దీన్, గుగులోత్ కిషన్ నాయక్, కె. చంద్రమౌళి, మంద శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజేఐ గవాయ్‌పై దాడి రాజ్యాంగంపై దాడియేనని డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ అన్నారు.హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన ప్రదర్శన నిర్వహించారు. దాడికి బాధ్యుడైన రాకేష్ కిశోర్‌ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో ప్రజా సంఘాల నేతలు ఎం.చుక్కయ్య, కొమ్ముల కరుణాకర్, డాక్టర్ మంద వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా, నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి, సీపీఎం జిల్లా నాయకులు చుక్కయ్య, వెంకట్, వాంకుడోత్ వీరన్న, తిరుపతి, మంజుల, మానస, లచ్చమ్మ, రమాదేవి, రాధిక తదితరులు పాల్గొన్నారు సీజేఐపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మైనారిటీ సెల్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ నయీమొద్దీన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిశోర్‌పై చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ నేతలు ఇస్మాయిల్, సర్వర్, సందాని, రశీద్, షాహీన్, మహ్మద్ నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని సంస్థలపై చర్యలు తీసుకోవాలి

వినియోగదారుల మండలి ప్రతినిధులు ఫిర్యాదు



లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పి. రాజేశ్వర్‌కు ఫిర్యాదు చేస్తున్న సాంబరాజు చక్రపాణి, ఎం. సుదర్శన్

హనుమకొండ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): విదేశీ చికెన్ ముక్కలు, విదేశీ కూల్‌డ్రింక్స్ వ్యాపారంపై మంగళవారం వినియోగదారుల మండలి జాతీయ ప్రతినిధులు సాంబరాజు చక్రపాణి, మొగిలిచెర్ల సుదర్శన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావుల రంజిత్ కుమార్‌లు లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పి.రాజేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. విదేశీ ఆన్‌లైన్ ఆహార వ్యాపార సంస్థలు ప్యాకింగ్‌పై చికెన్ ముక్కల బరువు, ధర, నాణ్యత వివరాలు పేర్కొనకపోవడం, 200 ఎంఎల్ కూల్ డ్రింక్స్ బాటిల్ రూ.99లకు అమ్మడం, ఎక్కువ కాలం నిల్వ చేసిన చికెన్ స్టోరేజ్ సమాచారం గోప్యంగా ఉంచడం తదితర అంశాలు లీగల్ మెట్రాలజీ చట్ట నిబంధనలను ఉల్లంఘించి, వినియోగదారులను మోసగిస్తున్నారని వినియోగదారుల ప్రతినిధులు రాజేశ్వర్‌కు విన్నవించారు. విదేశీ ఆన్‌లైన్ ఆహార వ్యాపార సంస్థలు చికెన్ ఫ్రైడ్ ముక్కల్లో గ్లూటామేట్ మోనో సోడియం అధిక శాతం కలపడం వల్ల చిన్న పిల్లలు, గర్భిణులకు హానికరమని, చక్రపాణి, సుదర్శన్ పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటానని లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ రాజేశ్వర్ హామీ ఇచ్చారు.

ధాన్యం కొనుగోలులో నిబంధనలు పాటించాలి

• రైతులకు కేంద్రాల్లోనే ట్రక్ షీట్ అందించాలి
• ములుగు కలెక్టర్ దివాకర

ఏటూరునాగారం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజనూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని కలెక్టర్ దివాకర అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలన్నారు. జిల్లాలో దాదాపు రూ. 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 175 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ధ్యానం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతులు ఎందరు.. వివరాలు, సాగు చేసిన భూ విస్తీర్ణం, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలన్నారు. షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని సూచించారు. ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్‌లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని అన్నారు. డిజిటల్ మేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షాఫైజల్ హుస్సేని, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాంపతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, పలు మండలాల వ్యవసాయశాఖ అధికారులుతో పాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

నైపుణ్య కోర్సులు సద్వినియోగం చేసుకోవాలి

ఏటీసీ నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ఐటీఐ కళాశాల, ఏటీసీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లను పరిశీలించి, సిబ్బందితో, శిక్షణార్థులతో మాట్లాడారు. శిక్షణా కార్యక్రమాల పురోగతి, సదుపాయాలు, ఏటీసీ పనుల స్థితిని కలెక్టర్ సమీక్షించారు. అనంతరం ఏటీసీ కోసం వచ్చిన మెషినరీ, ఫర్నిచర్, ఇంకా పూర్తి కావాల్సిన పనులు, రిక్రూట్మెంట్ అయిన ట్రైనర్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్నివసతులు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. శిక్షణ నాణ్యత, వృత్తి విద్యా సదుపాయాల విస్తరణ, విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల శిక్షణా ప్రమాణాలను మరింత మెరుగుప రచాలని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విధానాలను నవీకరించాలని అధికారులు, ఇన్‌స్ట్రక్టర్లకు సూచించారు. ప్ర స్తుత ఏటీసీ సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని, త ల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా వి ద్యార్థులు బాగా చదువుకొని ములుగు జి ల్లాకు మంచి పేరు తీసుకొని రవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో, తహసీల్దార్ జగదీశ్వర్, ఏటీసీ సిబ్బందితో పాటు సంబంధిత అధికారులు, ఇన్‌స్ట్రక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

వాజేడు (ఆంధ్రజ్యోతి): ఏటీసీలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ దివాకర అన్నారు. మండల కేంద్రంలోని ఐటీఐలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటరును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏటీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన అధునాతన యంత్రాలను ఆయన పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఏటీసీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణను వినియోగించుకొని భవిష్యత్తుపై దృష్టి సారించాలన్నారు. పరిశ్రమలకు అనుగుణంగా శిక్షణ విధానాలను రూపొందించాలన్నారు. ప్రభుత్వం, టాటా కంపెనీ సంయుక్తంగా ఏటీసీలను నిర్వహిస్తోందని, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఏటీసీలలో అడ్మిషన్ పొందిన విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు. హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి విద్యార్థులు తీసుకెళ్లారు. ఆయన వెంట ఐటీఐ ప్రిన్సిపాల్ శేఖర్, ఎంపీవో శ్రీకాంత్ నాయుడు, ఆర్ఐ కుమారస్వామి, ఐటీఐ కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

గ్రామస్థుల సహకారంతోనే పోడు భూమిలో పనులు : ఫారెస్టు రేంజర్

ఏటూరునాగారం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నబోనయిపల్లి శివారులోని పోడు భూమిలో ఆ గ్రామస్థుల సహకారంతోనే పోడు భూమిలో ట్రెంచ్ పనులు ప్రారంభించి మొక్కలు నాటామని అటవీ శాఖ సౌత్ రేంజ్ అధికారి అబ్దుల్ రహ్మాన్ స్పష్టం చేశారు. ఈనెల 6న పోడు రైతులు అటవీశాఖ అధికారుల తమ భూముల్లో పండ్ల మొక్కల పేరుతో తుమ్మ చెట్లను నాటడంపై రైతులు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగిన విషయం విదితమే. ఈ విషయంపై మంగళవారం అటవీశాఖ సౌత్ రేంజ్ అధికారి విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్థుల సహకారం, ఆలోచనతోనే ఏప్రిల్ నెలలో పోడుభుమిలో ట్రెంచ్ పనులు ప్రారంభించామని తెలిపారు. దీనికి సుమారు రూ. 13 లక్షలు ప్రభుత్వ నిధులను ఖర్చు చేశామన్నారు. మొదట అటవీ జాతి మొక్కలు కాకుండా, పండ్ల సాయం ఇచ్చే మొక్కలు కావాలని గ్రామస్థులు, రైతులు కోరారని తెలిపారు. వారి కోరిక మేరకు కలెక్టర్ ఆదేశాలతో ఆ భూముల్లో ఉసిరి, నేరేడు, సీతాఫల్, మామిడి, పనస వంటి పండ్ల మొక్కలను నాటామన్నారు. కొంతకాలం తర్వాత గ్రామస్థులు తమ ఆలోచన మార్చుకుని, ప్లాంటేషన్ పనులను నిలిపివేశారని, ఆ తర్వాత కూడా తము సజావుగా పనులు పూర్తి చేశామని వివరించారు.

పారామెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగు టౌన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పారామెడికల్ కోర్సులను హైదరాబాద్‌లో చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ (బైపీసీ, ఎంపీసీ) ఉత్తీర్ణులైన విద్యార్థులు డీఎంఎల్‌టీ, డీఎంఎస్‌వోటీ కోర్సుల్లో చేరేందుకు ఈనెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని, పేర్కొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా శంకర్‌గౌడ్



వెంకటాపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీదేవిపేట గౌడ సంఘం అధ్యక్షుడిగా గట్టు శంకర్‌గౌడ్ మూడో సారి ఏకగ్రీవం ఎన్నికయ్యారు. మంగళవారం లక్ష్మీదేవి పేటలో నల్లగుంట, బూర్గుపేట, లక్ష్మీదేవిపేట గ్రామాల గౌడ కుల స్థుల సమక్షంలో ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షుడిగా మెరుగు మల్ల య్య, సభ్యులుగా బుర్ర సదానందం, మామిండ్ల సంపత్, చిర్ర హరీష్, బుర్ర అశోక్, చిర్ర గణేష్, వీరగాని రమేష్, పెరుమాండ్ల విక్రమ్, కొండ తిరుపతి, కారు పోతుల చిన్నరాజు, కొండ శంకర్, జనగాం రవీందర్, కాసగాని ఓదెలు ఎన్నికయ్యారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ములుగు రూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ అన్నారు. ఇటీవల ఉత్తరాఖండ్‌లో అండర్ 19 క్రికెట్ పోటీలో పాలకుర్తి రేవంత్ గౌడ్, జూడో క్రీడలో హార్దిక్ గౌడ్ పాల్గొని ప్రతిభ కనబరచగా గౌడ సంఘం ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులి నర్సయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్రి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు సారయ్య గౌడ్, మధూకర్, రాజమౌళి, శ్రీధర్, అశోక్, మధు, సురేష్, రఘు, సదయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

కన్నాయిగూడెం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు ఎం.డి.అఫ్సర్ పాషా అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ములుగు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కల్యాణి హాజరయ్యారు. అనంతరం మహిళా కాంగెస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కోరగట్ల అనిత, ఉపాధ్యాక్షురాలిగా పుల్ల సుశీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు, రాజేందర్. సాంభశివరావు, సురేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

ఏటూరునాగారం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బాకీ కార్డుల ద్వారా ప్రజలకు వివరించాలని బీఆర్‌ఎస్‌జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. మండల కేంద్రంలో ఆయన పార్టీ నాయకులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంపై ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్ బాబు, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

నిందితుడి ఆచూకీ తెలిస్తే చెప్పండి : సీఐ

ఏటూరునాగారం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కోర్టులో హాజరు కాకుండా తప్పిం చుకు తిరుగుతున్న నిందితుడి ఆచూకీ తెలియజేయాలని ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలం లోని అల్లావారిఘణపురం గొత్తికోయగూడానికి చెందిన పోడియం భీమయ్య ఓ కేసులో నిందితుడని, కొంతకా లంగా కోర్టు ఎదుట అతడు హాజరు కావటం లేదని సీఐ తెలిపారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని, అతని సమాచారం తెలిపిన వారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరా రు. భీమయ్య గురించి సమాచారం అందించిన వారికి తగిన బహుమతి ఉంటుందని సీఐ పేర్కొన్నారు.



నిందితుడు పోడియం భీమయ్య

కాంగ్రెస్ నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హితవు పలికారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విస్మరించిందని విమర్శించారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్కటినీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు. పైగా బీఆర్‌ఎస్‌ను విమర్శించడం విడ్డూర మన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధోకా చేసి ఉంటే రాష్ట్ర ముఖ చిత్రం ఈ విధంగా ఉండేది కాదన్నారు. అన్ని రంగాల్లో దూర దృష్టితో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే కనీస అర్హత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ప్రజలు మండిపడు తున్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయ కులు సెగ్గం సిద్ధు, జంగేడు పీఏసీఎస్ చైరన్ మేకల సంపత్ యాదవ్, బేతోజు భరత్‌కుమార్, నూనె రాజు, జక్కం రవికుమార్, పోలవేణి అశోక్ యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రశ్నించే అర్హత లేదు

చిట్యాల ఏఎంసీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి

చిట్యాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : తన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసిన బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత లేదని ఏఎంసీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి వ్యాఖ్యానించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కా ధోఖా కార్డ్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ తన పాలనలో బీఆర్ఎస్ దళితులకు, రైతులకు, నిరుద్యోగులకు, ఉద్యమకారులను పట్టించకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అనేక ప్రజాసంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, అధికార ప్రతినిది దొడ్డి కిష్టయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్, కామిడి రత్నాకర్‌రెడ్డి, మూల శంకర్, యూత్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, నాయకులు ఆకుల రవీందర్, గుర్రపు తిరుపతి, మల్లేష్, రవీందర్‌రెడ్డి, నర్సింహరాములు పాల్గొన్నారు.

అధ్యాపకుడికి సంఘమిత్ర ట్రస్టు చేయూత

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకుడు శంకర్ ఇటీవల అనారోగ్య బారిన పడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన నివస్తున్న చిట్యాల మండలంలోని గోపాలపురం గ్రామానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం వెళ్లి పరామర్శించాయి. సంఘమిత్ర ట్రస్టు చైర్మన్, సంఘమిత్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ హరి కృష్ణ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు సంఘమిత్ర ట్రస్టు బాసటగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరేందర్, రాజు, ఆనంద్ పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న సంఘమిత్ర ట్రస్ట్ బృందం

తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

మహాముత్తారం, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ అశోక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. భూభారతికి భూభారతీకి సంబందించిన సమస్యలపై తహసీల్దార్ డి.శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకొన్నారు. ధరఖాస్తులను త్వరగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట డీటీ సందీప్, ఆర్ఐ భాస్కర్ తదితరులు ఉన్నారు.

'రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసింది బీఆర్ఎస్సే..'

టేకుమట్ల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ విమర్శించారు. మంగళవారం మండలంలోని రామకిష్టాపూర్(టి), టేకుమట్ల గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కా ధోకా కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సతీష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నాళ్లు అందినకాడికి దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంగారం జీపీని సందర్శించిన డీఎల్‌పీవో

కాటారం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో డీఎల్‌పీవో (డివిజనల్ పంచాయతీ అధికారి) మల్లికార్జున్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. జీపీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారీని పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ పనులను పర్యవేక్షించి నిరంతరం పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేయించాలని పంచాయతీ కార్యదర్శి కరుణాకర్‌ను ఆదేశించారు. జీపీ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూడాలని డీఎల్‌పీవో సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కరుణాకర్, జీపీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వాల్మీకి మహర్షికి ఘన నివాళి



వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ కిరణ్‌ఖరే

కృష్ణకాలనీ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మహర్షి వాల్మీకి జయంతిని భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి ఎస్పీ కిరణ్‌ఖరే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వాల్మీకి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, డీపీఓ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చిట్యాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గోపాలపురం, తిరుమలపురం గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నిశీధర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్, జిల్లా నాయకులు గొర్రె శశి, సుధగాని శ్రీనివాస్, మండల నాయకులు శ్రీపెల్లి అనిల్, రాజేష్, శ్రీకాంత్, గోపగాని స్వామి, కృష్ణ, సారంగపాణి ఉన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీజేపీ నేతలు

నేడు కుమరం భీం వర్ధంతి సభ

వాజేడు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): వాజేడులో కుమరం భీం వర్ధంతి సభను బుధవారం నిర్వహిస్తున్న ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. ఏవీఎస్‌సీ జిల్లా అధ్యక్షుడు బోదెబోయిన సురేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఏఎన్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లెబోయిన సర్వేశ్వరరావు మాట్లాడారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన కుమరంభీం వర్ధంతిని వాజేడులో నిర్వహిస్తున్నామని ఆదివాసీ జేఏసీ చైర్మన్ దబ్బకట్ల సుమన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ఆదివాసీలందరూ తరలిరావాలని కోరారు. సమావేశంలో తుడుందెబ్బ సీనియర్ నాయకుడు తల్లడి నానబాబు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి : అదనపు కలెక్టర్

తాడ్వాయి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని ములుగు అదనపు కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. తాడ్వాయి మండలంలోని రైతు వేదికలో వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన సౌకర్యాలు, ఉచిత వైద్య శిబిరం, నీడ ఏర్పాటు, తాగు నీరు సౌకర్యం, మరుగుదొడ్లు, ధాన్యం పరిశీలించే పరికరాలు, తూర్పా యంత్రాలు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్వహకులను, వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అదే విధంగా రైతులకు వాతావరణ సూచనలు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని అన్నారు.

చికిత్స పొందుతూ వీవోఏ మృతి

చిట్యాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన ఐకేపీ వీవోఏ బండారి రమేష్ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రమేష్ మూడు నెలలుగా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. సెప్టెంబరు 27న తను నివాసం ఉంటున్న ఇంటికి నడిచి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈప్రమాదంలో గాయపడిన రమేష్‌ను కుటుంబ సభ్యులు నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. రమేష్ ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడికి భార్య స్వర్ణలత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే రమేష్ అకాల మృతితో ఒడితలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

లక్ష్మీపురంతండాలో పోలీసుల కార్డన్‌సెర్చ్

చిట్యాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లక్ష్మీపురంతండా గ్రామంలో సీఐ మల్లేష్ నేతృత్వంలో పోలీసులు మంగళవారం సాయంత్రం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అనుమతి పత్రాలు లేని 8 వాహనాలను సీజ్ చేయడంతో పాటు 10 లీటర్ల గుడుంబా, 350 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈసందర్భంగా సీఐ మల్లేష్ మాట్లాడుతూ సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని గ్రామస్థలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో చిట్యాల, మొగుళ్లపల్లి ఎస్సైలు శ్రావణ్ కుమార్. అశోక్‌కుమార్, మహిళా ఎస్సై హేమలత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌కు పుట్టగతులు ఉండవు'

మొగుళ్లపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌పై అసత్యపు ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్‌కు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమా రస్వామి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేక రులతో మాట్లాడారు. బీఆర్ఎస్‌పార్టీ అధికా రంలో ఉన్నప్పుడు రూ.8కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ఎన్నో హామీలిచ్చి వాటిని తుంగలో తొక్కారని అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని, దళితబంధు అందరికీ ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షే మమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని అన్నారు. ఆయన వెంట ఏఎంసీ వైస్ చైర్మన్ ఎమ్డీ.రఫీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్, నాయకులు క్యాతరాజు రమేష్, రొంటాల సంపత్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

చిట్యాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని తిరుమలపురం, ఒడితల, గోపాలపురం గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుల ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు ఈసందర్భంగా రవీందర్, సాగర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి వచ్చే అధికార పార్టీ నాయకులను హామీలు నెరవేర్చాలని నిలదీయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ క్రాంతి కుమార్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, ప్రధానకార్యదర్శి మడికొండ రవీందర్‌రావు, నాయకులు కొండ కృష్ణ, ఏరుకొండ రఘు, కాట్రేవుల కుమార్, ఇజ్జిగిరి ఆనందం, కొమురయ్య, సదానందం, కూస ప్రశాంత్, మేదరి కృష్ణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ బాకీ కార్డుల పంపిణీ

గణపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మినరసింహారావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని విమర్శలు చేశారు. ప్రజలకు బాకీ పడ్డ హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం ఓదాకర్, రామంచ భద్రయ్య, వైనాల వెంకటేష్, రంగయ్య, సాంబయ్య, మామిడి సాయి, కృష్ణ, లక్ష్మినారాయణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీలో ఆగని వసూళ్లు!

మల్హర్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్లారం ఇసుక క్వారీలో వసూళ్ల పర్వం యథేచ్ఛగా సాగుతోంది. ఒక్కో లారీ లోడింగ్‌కు రూ.3 వేల నుంచి 4 వేల వరకు వసూలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.. నిబంధనల విరుద్ధంగా దందా సాగుతున్నా టీజీఎండీసీ అధికారులు కన్నెత్తి క్వారీ వైపు చూడటం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇసుక అవసరాన్ని బట్టి లారీలు సీరియల్లో లేకున్నా ఒక్కో లారీ వద్ద నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నట్లు డ్రైవర్లు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. దీంతో సీరియల్లో ఉంటూ ఇసుక కోసం పడిగాపులు కాస్తున్న లారీల డ్రైవర్లు క్వారీ నిర్వహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్వారీలో రోజుకు సుమారు వంద లారీలు లోడ్ అవుతున్నాయి.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : జయశంకర్
Jayashankar Aco - 9985426984,
Bhupalpally SR - 8008795764
Mulugu SR - 9849245045, Eturunagaram
SR - 7673960447 ACM - 9985411664